సాక్షి
ప్రకాశం

ఆదివారం । 9 । జూన్ । 2024



రెడీ.. గెట్ సెట్.. గో!

ఒంగోలు నగరం రాజీవ్‌నగర్‌లోని జుబ్లియంట్ స్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో స్కేటింగ్‌లో చిన్నారులు సత్తా చాటుతున్నారు.

- 8లో..



రూ.204 కోట్ల పొగాకు కొనుగోలు

ఒంగోలు-1 పొగాకు వేలం కేంద్రంలో కొనుగోళ్లు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.204 కోట్ల విలువ చేసే పొగాకు కొనుగోలు చేసినట్లు పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి ఎం.రవికాంత్ తెలిపారు.

- 8లో..

గరిష్టం/కనిష్టం
34/25

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

వైఎస్ జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కేపీ



వైఎస్ జగన్‌తో మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి

బేస్తవారిపేట: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలో శుక్రవారం మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, ఆయన సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి కలిశారు. ఎన్నికలకు సంబంధించిన విషయాలను వివరించారు. మీ వెంటే మా ప్రయాణమంటూ జగన్‌కు తెలిపారు. నాయకులు, కార్యకర్తలెవరూ అధైర్యపడవద్దని, లక్షలాది మంది ప్రజలు మీ వెంట ఉన్నారని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు.

జిల్లాలోని 29 మండలాల్లో వర్షం

ఒంగోలు సెంట్రల్: జిల్లాలోని 38 మండలాలకుగానూ 29 మండలాల్లో శుక్రవారం వర్షం కురిసింది. మొత్తం 752.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గిద్దలూరులో 140.8 మిల్లీమీటర్లు, టంగుటూరులో 64.4, దోర్నాల 48.8, చీమకుర్తి 8, మర్రిపూడి 46.2, తర్లుపాడు 37.8, పుల్లలచెరువు 30.6, ఎస్.కొండ 29.8, కొండపి 28.4, జరుగుమల్లి 27.6, అర్ధవీడు 26.8, పొన్నలూరు 24.2, పామూరు 23.6, పీసీ పల్లి 22.2, ఎస్ఎన్ పాడు 18.2, ముండ్లమూరు 17.4, రాచర్ల 17.2, పొదిలి 14.2, కొత్తపట్నం 12.8, ఎన్‌జీ పాడు 12.6, కంభం 11, కె.కె మిట్ట 10, కొమరోలు 7.6, ఒంగోలు, ఒంగోలు అర్బన్ 6.4 చొప్పున, పెద్దారవీడు 5.6, మద్దిపాడు 5.4, తాళ్లూరు 4.2, మార్కాపురం 2.8, బేస్తవారిపేట 1.4 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. సరాసరి 19.3 మిల్లీమీటర్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

నిమ్మ రైతుకు.. మంచిరోజులు

నిమ్మ రైతులకు భరోసా లభిస్తోంది. నిమ్మ సాగు చేసే రైతుల అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టడం, ప్రధానంగా సకాలంలో వర్షాలు కురిసి దిగుబడి పెరగడంతో రైతులు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వ ప్రోత్సాహం అందుతుండటంతో నిమ్మతోటలు కళకళలాడుతున్నాయి. నిమ్మ రైతుకు మంచి రోజులు వచ్చాయి.

- కళకళలాడుతున్న నిమ్మతోటలు
- జిల్లాలో 3,099 ఎకరాల్లో సాగు
- అత్యధికంగా హెచ్‌ఎం పాడు మండలంలో 1,101 వేల ఎకరాల్లో సాగు
- ప్రస్తుతం టన్ను రూ.40 వేలు
- నాణ్యతను బట్టి అదనంగా రూ.10 వేలు
- నిమ్మ రైతుకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహం



మొరవారిపల్లిలో నిమ్మ గ్రేడ్ చేస్తున్న కూలీలు

ఒంగోలు సెంట్రల్/హనుమంతునిపాడు: జిల్లాలో నిమ్మతోటలు కళకళలాడుతున్నాయి. మొత్తం 3,099.65 ఎకరాల్లో నిమ్మ పంట సాగవుతోంది. ఉద్యానశాఖ తోటల పునరుద్ధరణ పథకం కింద ముదురు తోటలను తొలగించి మొక్కలు నాటుకుంటే హెక్టార్‌కు రూ.17,700 ప్రభుత్వం అందించింది. రైతులు నర్సరీల వద్ద బిల్లులు తీసుకుని ఉద్యానవన శాఖకు సమర్పిస్తే ఉద్యానవన అధికారి నాటిన మొక్కలను ఫొటోలు తీసుకుని నివేదికలు అందజేస్తే నగదు మంజూరు చేస్తోంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు నిమ్మ సాగుపై ప్రోత్సాహం లభిస్తోంది. ఎస్సీ, ఎస్టీలకు 10 ఎకరాల్లోపు, ఓసీ, బీసీలకు 5 ఎకరాల్లోపు నిమ్మ సాగుచేసుకుంటే రాయితీలు అందజేస్తున్నారు. సేద్యం ఖర్చులను కూడా ఉపాధి హామీలో పంపిణీ చేస్తున్నారు. వైఎస్సార్ జలకళ ద్వారా నిమ్మతోటల్లో ప్రభుత్వం ఉచితంగా బోర్ల నిర్మాణం చేపట్టింది. ఇందుకోసం ప్రభుత్వం బోరు, కేసింగ్ పైపు, మోటారు, విద్యుత్ సౌకర్యం మొత్తం కలిపి ఒక్కొక్క రైతుకు రూ.4 లక్షల వరకు ఖర్చు చేసింది. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అమలు చేసిన జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాంతంలో కాలువలు తవ్వించడంతో తోటలకు నీటి వసతి పెరిగింది.

విస్తరిస్తున్న సాగు విస్తీర్ణం...

రైతులు ఇతర పంటల దిగుబడితో పోల్చి చూసుకుని నిమ్మ సాగు లాభదాయంగా ఉందంటున్నారు. ధరల్లో ఆటుపోట్లు ఉన్నా నిమ్మకు మినిమం గ్యారంటీ ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో నిమ్మ తోటలను నరికి వేసిన రైతులు ఇప్పుడు నిమ్మ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించుకునేందుకు సిద్ధపడుతున్నారు. తొలగించిన తోటల స్థానంలో తిరిగి రైతులు నిమ్మ మొక్కలనే నాటేందుకు ఆసక్తి చూపుతున్నారు. చాలా మంది రైతులకు నిమ్మ సాగే ప్రధాన పంటగా మారింది. గతంలో తోటలను నరికి వంట చెరుకుగా మార్చిన రైతులు ప్రస్తుతం వందలాది ఎకరాల్లో తోటల పెంపకానికి ప్రయత్నిస్తున్నారు.



హెచ్‌ఎం పాడులో సాగులో ఉన్న నిమ్మతోటలు



గ్రేడ్ చేసిన నిమ్మకాయలు

> **ఎగుమతులతో లాభాలు**
>
> 
>
> నిమ్మకాయలకు మంచి గిరాకీ ఉంది. టన్ను రూ.40 వేల వరకు ధర పలుకుతోంది. మధ్యలో కొంత ధరలు తగ్గినా మళ్లీ పుంజుకున్నాయి. పెంపకానికి ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖాధికారుల సలహాలను రైతులు పాటిస్తూ మంచి దిగుబడులు పొందుతున్నారు.
>
> – వై.గోపీచంద్, జిల్లా ఉద్యానవనశాఖాధికారి, ఒంగోలు

అత్యధికంగా హెచ్‌ఎం పాడులో సాగు...

జిల్లాలో నిమ్మసాగుకు హనుమంతునిపాడు మండలం పేరుగాంచింది. ఇక్కడ ఎర్ర భూములు కావడంతో నిమ్మతోటలకు అనుకూలంగా ఉంటాయి. దీంతో ఎక్కువ మంది నిమ్మసాగుపై మొగ్గు చూపుతున్నారు. కనిగిరి డివిజన్ ఆరు మండలాల్లో నిమ్మతోటల సాగు విస్తారంగా ఉంది. డివిజన్‌లో అధికారుల లెక్కల ప్రకారం 1200 హెక్టార్లకు పైబడి లేత ముదురు తోటలు సాగులో ఉన్నాయి. ఒక్క హనుమంతునిపాడు మండలంలోనే నిమ్మ సాగు 1500 ఎకరాల్లో ఉన్నట్లు అధికారుల లెక్కల ప్రకారం తెలుస్తోంది. అనధికారికంగా అసైన్డ్ భూముల్లో 1000 ఎకరాలకుపైగా నిమ్మ సాగు జరుగుతోంది.

నిలకడగా ధరలు...

గతంతో పోలిస్తే నిమ్మ ధరలు నిలకడగా ఉన్నాయి. మే నెలలో టన్ను ధర రూ.65 వేలు పలికింది. ప్రస్తుతం టన్ను ధర రూ.40 వేలు ఉంది. నాణ్యతను బట్టి టన్ను రూ.50 వేల వరకు ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. దీంతో రైతులు పంటలను కాపాడుకోవటంలో నిమగ్నమయ్యారు. స్థానిక మార్కెట్‌తో పాటు రాష్ట్రంలో ఇతర మార్కెట్లకు, అత్యధికంగా హైదరాబాద్, ముంబై, బెంగళూరు మార్కెట్లకు నిమ్మ కాయలను ఎగుమతి చేస్తున్నారు.

నిమ్మరైతులకు జగన్ భరోసా...

నిమ్మ రైతులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గడిచిన ఐదేళ్లుగా ఎంతో భరోసా ఇచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు ఉచితంగా బోర్లు వేయించడం వల్ల నిమ్మ రైతులకు భరోసా కల్పించినట్టయింది. అన్ సీజన్‌లో కూడా గిట్టుబాటు ధర ఉండేలా చేస్తే మంచిది. కోల్డ్ స్టోరేజీలను నిర్మించి కాయలు నిల్వ చేసుకునేందుకు అవకాశం కల్పించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది.

సాగు విస్తీర్ణం వివరాలు ఇలా...

మండలం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)
హనుమంతునిపాడు	1101.10
పెదచెర్లోపల్లి	59.70
యర్రగొండపాలెం	251.74
త్రిపురాంతకం	40.20
అర్ధవీడు	46.13
కనిగిరి	179.82
తాళ్లూరు	10.22
బేస్తవారిపేట	0.94
పుల్లలచెరువు	230.28
పామూరు	171.78
వెలిగండ్ల	204.69
తర్లుపాడు	0.46
మార్కాపురం	17.65
దోర్నాల	3.13
పెద్దారవీడు	4.36
దొనకొండ	10.33
కొనకనమిట్ల	184.08
దర్శి	84.65
సీఎస్ పురం	2.00
పొదిలి	126.62
కురిచేడు	2.00
ముండ్లమూరు	17.38
ఎస్ఎన్ పాడు	96.09
మద్దిపాడు	1.70
మర్రిపూడి	14.69
చీమకుర్తి	73.43
రాచర్ల	4.92
పొన్నూరు	3.06
కొమరోలు	27.60
కొండపి	28.17
కంభం	1.16
గిద్దలూరు	3.36
జరుగుమల్లి	16.52
ఒంగోలు	39.95
టంగుటూరు	35.26
నాగులుప్పలపాడు	4.48
మొత్తం	3099.65

ఇది దర్శి ప్రజల విజయం

- వైఎస్సార్ సీపీ, జగనన్నపై ప్రేమతోనే నాకు ఓట్లేశారు
- అమ్మ బూచేపల్లి వెంకాయమ్మ, నాన్న బూచేపల్లి సుబ్బారెడ్డిపై అభిమానంతో నన్ను గెలిపించారు
- ప్రజలందరికీ అందుబాటులో ఉంటా
- ఎవరికి ఏ కష్టం వచ్చినా నేరుగా నన్ను సంప్రదించండి
- ఇకపై కూడా కలిసికట్టుగా ఉందాం
- విగ్రహాలు ధ్వంసం చేస్తే టీడీపీ వారికి ఏం వస్తుంది
- ఇళ్లపై దాడి చేసే కొత్త సంస్కృతి దర్శికి తీసుకురావద్దు
- దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, పక్కన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను సాధించిన విజయం దర్శి నియోజకవర్గ ప్రజల విజయమని డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. దర్శి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటిసారి దర్శి వచ్చిన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్థానిక వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి పాల్గొన్నారు. వారిని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని దుశ్శాలువాలు, పూలమాలలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. తామంతా జగనన్న ఇచ్చిన పథకాలు తీసుకుని ఓట్లేసి గెలిపించామని, తమతో పాటు రాష్ట్రంలో పథకాలు తీసుకున్న వాళ్లంతా ఇదేవిధంగా ఓట్లేశారని, అయినప్పటికీ జగనన్న సీఎం ఎందుకు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తమకు పలు అనుమానాలు ఉన్నాయని కన్నీటి పర్యంతమయ్యారు. వారందరినీ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఓదార్చారు. మళ్లీ జగనన్నను సీఎం చేసుకునే అవకాశం వస్తుందని, మీరంతా అధైర్యపడవద్దని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా 91 శాతం పోలింగ్ దర్శి నియోజకవర్గంలో జరిగిందన్నారు. తన విజయానికి కష్టపడిన ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్ సీపీపై అభిమానంతో, జగనన్నపై ప్రేమతో, అమ్మ బూచేపల్లి వెంకాయమ్మ, నాన్న బూచేపల్లి సుబ్బారెడ్డి, తనపై నమ్మకంతో దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను రెండోసారి గెలిపించినందుకు ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటామని, ఏ కష్టం వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని, మెసేజ్ రూపంలో తెలియజేసినా వెంటనే స్పందిస్తానని తెలిపారు. ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసినందు వలనే విజయం సాధించామని, ఇకపై కూడా కలిసికట్టుగా పయనిద్దామని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందాయన్నారు. గ్రామగ్రామాన సచివాలయాలు ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చారన్నారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటి వద్దకే పథకాలు అందాయని తెలిపారు. అందరూ ఆదరిస్తారని, మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవుతారని ఆశపడ్డామన్నారు. కానీ, వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జగనన్నను కలిశామని, ఆయన కూడా ఎంతో బాధలో ఉన్నారని చెప్పారు. రానున్న రోజుల్లో నెలలో ఒక జిల్లాలో పర్యటించి ప్రజలందరినీ కలిసి సమస్యలు తెలుసుకునేలా ప్రణాళికలు చేపట్టనున్నట్లు జగనన్న చెప్పారన్నారు. ప్రకాశం జిల్లాకు జగనన్న వచ్చినప్పుడు మీ అందరినీ జగనన్న వద్దకు తీసుకెళ్తానని పార్టీ శ్రేణులకు శివప్రసాద్‌రెడ్డి హామీ ఇచ్చారు.

రాజంపల్లి ఘటన బాధాకరం...

టీడీపీ వారు ఎన్టీఆర్ విగ్రహాన్ని, వైఎస్సార్ సీపీ వారు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని పెట్టుకుని ఆరాధిస్తుంటారని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. 2004 నుంచి 2009 వరకు రాజన్న పాలన సుభిక్షంగా ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆయనను దేవుడిగా ఆరాధించారని తెలిపారు. పేదలందరికీ ఆరోగ్యశ్రీ, రైతులందరికీ రుణమాఫీ చేసిన ఘనత రాజశేఖరరెడ్డిదని అన్నారు. కానీ, దర్శి నియోజకవర్గ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాజంపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నిప్పు పెట్టి విగ్రహంపై సుత్తితో కొట్టి ధ్వంసం చేసి నీచ సంస్కృతికి శ్రీకారం చుట్టడం బాధగా ఉందన్నారు. దొనకొండ మండలంలోని కొచ్చర్లకోట పంచాయతీ తూర్పువీరాయపాలెం గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకుల ఇళ్లపై దాడి చేసి ఇంట్లో బాణసంచా పేల్చి వారిని విచక్షణా రహితంగా కొట్టి గాయపరచడం దారుణమన్నారు. ఇళ్లపై పడి కొట్టే సంస్కృతి దర్శికి తీసుకురావద్దని టీడీపీ వారికి హితవు పలికారు. ప్రజలంతా సమన్వయం పాటించాలని కోరారు. ఇటువంటి సంస్కృతిని తీసుకొస్తే కచ్చితంగా ప్రజా వ్యతిరేకతకు గురవుతారని బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వైద్యవిభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ఎం బాషా, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్ బాషా, ఎంపీపీలు సుధా అచ్చయ్య, సుంకర సునీతా బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, యడమకంటి వెంకటేశ్వరరెడ్డి, పార్టీ మండల కన్వీనర్లు తూము వెంకటసుబ్బారెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డి, మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, చింతా శ్రీనివాసరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ మాజీ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు, మాజీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మేడికొండ జయంతి, మేరుగ సుబ్బారెడ్డి, బత్తినేని వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీలు తాతపూడి రత్నరాజు, నుసుం నాగిరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కట్టెకోట హరీష్, మాజీ ఎంపీపీలు ఇత్తడి దేవదానం, వీరగంధం కోటయ్య, కౌన్సిలర్ ఆవుల జ్యోతి శివారెడ్డి, మజ్జువలి, అన్నవరపు రవి, మాజీ సాగర్ ప్రాజెక్టర్ వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేవీ రెడ్డి, పానుగంటి కోటయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




వైఎస్ జగన్ సీఎం కాలేదంటూ భావోద్వేగానికి గురవుతున్న మహిళలను ఓదారుస్తున్న బూచేపల్లి



పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు





క్లుప్తంగా

ఆటో రూపంలో కబళించిన మృత్యువు

వెలిగండ్ల: మండలంలోని పందువ సమీపంలో శనివారం జరిగిన ఆటో ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఎస్సై ఎం. శివ తెలిపిన వివరాల ప్రకారం.. పెరుగుపల్లి గ్రామానికి చెందిన కత్తి పోలు (70) ఓ కార్యక్రమానికి హనుమంతునిపాడు మండలం రామాయపల్లికి వెళ్లి తిరిగి ఆటోలో పెరుగుపల్లికి పయనమయ్యాడు. ఆటో అతివేగంగా వెళ్తుండగా.. పందువ గ్రామం సమీపంలో అదుపుతప్పి తిరగబడింది. డ్రైవర్ పక్కన కూర్చున్న కత్తి పోలు ఆటో కిందపడ్డాడు. తీవ్రగాయాలు కాగా.. చికిత్స నిమిత్తం కనిగిరికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి



కరెంట్ షాక్‌తో మృతి చెందిన పాడి గేదెలు

చీమకుర్తి: విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృతి చెందాయి. సంతనూతలపాడు మండలం మద్దులూరు బీసీ కాలనీలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలు, ఉరుములు, మెరుపుల కారణంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయి దాని నుంచి విద్యుత్ ప్రసారం జరిగి గేదెలు మృతి చెందినట్లు యజమాని ఐర్ల మోహన్‌రావు తెలిపారు. రెండు గేదెల విలువ దాదాపు రూ.2 లక్షల వరకు ఉంటుందన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలకు 225 మంది గైర్హాజరు

ఒంగోలు: ఏపీ ఓపెన్ స్కూల్ పరీక్షలకు 225 మంది గైర్హాజరైనట్లు ఏపీ ఓపెన్ స్కూల్ జిల్లా చైర్మన్ డి.సుభద్ర తెలిపారు. శనివారం జిల్లావ్యాప్తంగా జరిగిన సప్లిమెంటరీ పదో తరగతి పరీక్షలకు 459 మందికిగానూ 374 మంది, ఇంటర్ పరీక్షలకు 744 మందికిగానూ 663 మంది, ఎకనామిక్స్ పరీక్షకు 395 మందికిగానూ 336 మంది హాజరయ్యారు. పదో తరగతి పరీక్షలకు 85 మంది, ఇంటర్ పరీక్షలకు 140 మంది కలిపి మొత్తం 225 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఉచిత శిక్షణ

చీమకుర్తి: డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, సీవింగ్ మిషన్ ఆపరేటర్లకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రవితేజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంతనూతలపాడులోని ఎండ్లూరు డొంక వద్ద మహిళా ప్రాంగణంలో మహిళలకు ఉచితంగా మూడు నెలల శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి ఫెయిల్, పాస్ అయిన వారు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 99630 05209 సెల్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఘర్షణలో ఒకరికి తీవ్ర గాయాలు



చికిత్స పొందుతున్న రమణా రెడ్డి

సింగరాయకొండ: ఇంటి గోడ నిర్మాణం వివాదంలో జరిగిన ఘర్షణలో ఒకరి తలకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మండలంలోని ఊళ్లపాలెం గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పాకనాటి రమణారెడ్డి, ఏ. ప్రసాదరెడ్డి మధ్య గత కొన్ని సంవత్సరాలుగా గోడ వివాదం ఉంది. శనివారం ప్రసాదరెడ్డి గోడ నిర్మిస్తుండగా రమణారెడ్డి కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. దీంతో ఇరు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. తరువాత రమణారెడ్డి సెంటర్‌కు రాగా ప్రసాదరెడ్డి రాయితో రమణారెడ్డిపై దాడి చేసి తలపై కొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో రమణారెడ్డిని చికిత్స నిమిత్తం కందుకూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో ప్రసాదరెడ్డికి కూడా గాయాలయ్యాయన్నారు. ఈ ఘటనపై ఇరువురి ఫిర్యాదు మేరకు రెండు కుటుంబాల వారికి చెందిన ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై టి. శ్రీరాం తెలిపారు.



చేయి.. చేయి కలిపితే ఈజీ..



జూబ్లియంట్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో స్కేటింగ్ చేస్తున్న విద్యార్థులు



ఎలాగైనా నేర్చుకోవాల్సిందే..

రెడీ.. గెట్ సెట్.. గో!

ఆడేపాడే చిన్నారులు ఖాళీగా ఉంటే ఇల్లంతా గుల్ల అయినట్లే. వేసవి సెలవుల్లో ఏం చేయాలో దిక్కుతోచక అల్లరి చేయడం సహజం. అందుకే వారికి ఏదో వ్యాపకం పెట్టాలని తల్లిదండ్రులు అనుకుంటారు. ఇలా ఈ వేసవి సెలవులంతా చిన్నారులు సమ్మర్ కోచింగ్ క్యాంపుల్లో బిజీగా గడుపుతున్నారు. మ్యూజిక్, స్పోర్ట్స్, కరాటే.. ఇలా ఎవరికి నచ్చినవి వారు చేసుకుంటూ సరదాగా గడుపుతున్నారు. స్థానిక రాజీవ్‌నగర్‌లోని జూబ్లియంట్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులు స్కేటింగ్‌లో శిక్షణ పొందుతున్నారు. చలాకీగా స్కేటింగ్ చేస్తూ శారీరక దారుఢ్యాన్ని పెంచుకుంటున్నారు. సాక్షి, ఒంగోలు:



యా.. నాకు వచ్చేసిందోచ్.



చిన్నారులకు స్కేటింగ్ షూ వేస్తున్న తల్లి



స్కేటింగ్ నేర్చుకుంటూ కిందపడిన చిన్నారి



చిన్నారుల సందడి

రూ. 204 కోట్ల పొగాకు కొనుగోళ్లు



ఒంగోలు-1 వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లు



వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి సునీల్ కుమార్

చీమకుర్తి: ఒంగోలు-1 పొగాకు వేలం కేంద్రంలో ఇప్పటి వరకు రూ.204 కోట్ల విలువ చేసే పొగాకును కొనుగోలు చేసినట్లు బోర్డు వేలం నిర్వహణాధికారి ఎం.రవికాంత్ తెలిపారు. ఒంగోలు-1 వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన కొనుగోళ్ల గురించి మీడియాకు శనివారం తెలిపారు. ఇప్పటి వరకు 6 రౌండ్ల కొనుగోళ్లు పూర్తయ్యాయని, సోమవారం నుంచి 7వ రౌండ్ మొదలవుతుందన్నారు. మొత్తం 8.09 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలు చేశామని తెలిపారు. దానిలో బ్రైట్ రకం 15.80 శాతం, మీడియం గ్రేడు-22.41 శాతం, లోగ్రేడు-66.99 శాతం ఉన్నట్లు తెలిపారు. అత్యధిక ధర రూ.360 కాగా.. అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.251.91 పలికినట్లు రవికాంత్ తెలిపారు. గత 76 రోజుల నుంచి జరిగిన వేలంలో ఇప్పటి వరకు 46 కంపెనీల ప్రతినిధులు వేలంలో పాల్గొన్నట్లు వివరించారు.

పొగాకు అత్యధిక ధర రూ. 331

కొండపి (సింగరాయకొండ): స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో పొగాకు అత్యధిక ధర కేజీ రూ. 331 పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపార. వ్యాపారులు చతుకుపాడు, కె.అగ్రహారం, మూగచింతల, గుర్రప్పడియా, నెన్నూరుపాడు గ్రామాలకు చెందిన రైతులు 1228 బేళ్లు తీసుకొనిరాగా 1119 బేళ్లు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 109 బేళ్లను తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ. 331, కనిష్ఠ ధర రూ. 205, సరాసరి ధర రూ. 289.77. వేలంలో 23 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

త్రోబాల్ రాష్ట్ర జట్టుకు మార్కాపురం క్రీడాకారులు



రాష్ట్ర జట్టుకు ఎంపికైన త్రోబాల్ క్రీడాకారులు

మార్కాపురం: పట్టణానికి చెందిన పొట్టిండ్ల బసవేశ్వరరావు, పొట్టిండ్ల భాస్కర్, పాముల చిన్ననారాయణ, మచ్చ పెద్దిరాజు త్రోబాల్ రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. విశాఖపట్నంలో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకూ జరిగిన 47వ త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో కోచ్ ఎం.కొండలు ఆధ్వర్యంలో వీరు విజేతలుగా నిలిచి రాష్ట్ర జట్టుకు ఎంపికై జాతీయ స్థాయి పోటీల్లో ఆడనున్నారు. వీరిలో పొట్టిండ్ల బసవేశ్వరరావు మార్కాపురం జీజీహెచ్‌లో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తుండగా, పాముల చిన్న నారాయణ కనిగిరి మండలం విజయగోపాలపురానికి, మచ్చ పెద్దిరాజు తమటంవారిపల్లికిచెందినవారు. వీరు మాట్లాడుతూ తమ కోచ్ కొండలరావు సహకారంతో రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతిభ చూపినక్రీడాకారులనుపలువురు అభినందించారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

● బేల్దారీ మేస్త్రి మృతి



వెంకటేశ్వర్లు మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ శివబసవరాజు

మర్రిపూడి: ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్ర హనాలు ఢీ కొన్న సంఘటనలో బేల్దారీ మేస్త్రి మృతి చెందిన ఘటన మండలంలోని జువ్విగుంట సమీపంలోని చిమట రోడ్డులో శనివారం జరిగింది. పొన్నలూరు మండలం జి. మేకపాడు గ్రామానికి చెందిన బేల్దారీమేస్త్రి పెరుగు వెంకటేశ్వర్లు (41) నాటుకోళ్లు కొనుక్కునేందుకు ద్విచక్రవాహనంపై ఏలూరు గ్రామం బయలుదేరాడు. అదే సమయంలో కొండపి మండలం జాళ్లపాలెం గ్రామానికి చెందిన అలికేపల్లి చంద్రశేఖర్ రెడ్డి కూలీల కోసం ద్విచక్ర వాహనంపై చిమట గ్రామానికి వెళ్లే తిరిగి కొండపి వస్తున్నాడు. జువ్విగుంట సమీపంలోకి రాగానే రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోయి తీవ్రగాయాల పాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ శివబసవరాజు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. ఈ ఘటనలో వెంకటేశ్వర్లు తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ సీహెచ్ శివబసవరాజు తెలిపారు. మృతుని మేనమామ పెరుగు సుబ్బయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లో రెండేళ్ల క్రితం మేస్త్రీగా పని చేస్తున్న సమయంలో భార్య మృతి చెందడంతో కుమారుడుకు తోడుగా తన సొంత గ్రామమైన జి. మేకపాడులో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు.

ఘనంగా గంగమ్మ తిరునాళ్ల



అమ్మవారి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం



మాతంగి తుడుపుల కోసం ఆలయం వద్ద కూర్చున్న దంపతులు

మర్రిపూడి: మండలంలోని గుండ్లసముద్రం గ్రామంలో వేంచేసిన గ్రామదేవతైన గంగమ్మతల్లి తిరునాళ్ల శనివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిమలను, బొల్లేవులను పసుపు,కుంకుమ, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ప్రతిమలను గ్రామశివారులోని జమ్మిచెట్టు వద్ద జలిదిలో ఉంచారు. ఈ సందర్భంగా గ్రామభక్తులు ఆలయం వద్దకు చేరుకుని వాకా అనే ఇంటిపేరులగల వారిని రాజులుగా, మారెడ్డి, దేవరపల్లి, ఇనుకొల్లు అనే ఇంటిపేరుగలవారిని ప్రతానులుగానూ ఉండి ఆలయం ఎదరుకూర్చున్న దంపతులకు సంప్రదాయంగా బొట్లుపెట్టి మాతంగి తుడుపులు కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాత్రికి అమ్మవారిపావనాన్ని అన్ని వీధుల్లో మేళతాళాలతో ఘనంగా ఊరేగించారు. పావనం ఎదరు యువకులు బొల్లావులనెత్తుకుని వీరతాళ్లలో కళాత్మకంగా నృత్యం చేస్తూ అలరించారు. తిలకించేందుకు భక్తులు భారీగా ఆలయం వద్ద చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. మండల వ్యాప్తంగా వచ్చిన భక్తులతో సందడి నెలకొంది.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS

■ డి.కార్డియో, డి.యం. ఎల్.టి, డి.డయాలసిస్, డి.ఇసిజి, డి.యం. ఐటి, డి.అనస్థీషియా. చంద్ర పారా మెడికల్ కాలేజ్ C/o విజయభారతి కోచింగ్ సెంటర్, అంజయ్యరోడ్,ఒంగోలు. ✆ 77805 34200 [O-189975]

■ గుంటూరు జిల్లాలో అగ్రికల్చర్‌లో పాలిటెక్నిక్ సీట్లు కలవు. నో ఎంట్రన్స్ Exam, 2సం॥ కోర్స్ 10th పాస్ అర్హత. ఒంగోలులో టెలికాలర్స్ కావలెను. ✆ 8977958807, 93927 42978 [O-189989]

PARAMEDICAL

■ ప్రభుత్వ పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్లు DMLT, Ophthalmic, Radio graphic, Medical Imaging, Anesthesia, Cardiology, OT Technician, Dialysis, Optometry ECG, Cathlab, Health Assistant, విద్యార్హత : ఇంటర్ ఎనీ గ్రూప్ స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు. పరమేశ్వరి కాలేజ్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్, ఒంగోలు. ✆ 72075 55666, 96408 24225 [OA-242]

Real Estate

■ గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్, ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు సం॥ 9999955545 [G-9214]

FLAT FOR / SALE

■ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఫర్‌సేల్, సమతానగర్, 2వలైను లక్ష్మీ రెసిడెన్సీ G1 ఉత్తరం వాకిలి, 1080చ॥అ॥, వెంకటేశ్వరస్వామి గుడిదగ్గర, ధర 38లక్షలు. సంప్ర॥ ✆ 90520 61974. [O-189985]

■ కొప్పోలు మెయిన్‌రోడ్డు దగ్గరలో నూతనంగా నిర్మించిన అపార్ట్మెంట్ నందు అందుబాటు ధరలో ఫ్లాట్స్ కలవు. ✆ 9100290014. [OA-244]

LAND FOR SALE

■ కనిగిరి, రాచగుండ్లపాడు. 2 బోర్లతో ఎర్ర చందనానికి అనువైన 14 ఎకరా పొలం. ఎకరం 10 లక్షలు. ఫోన్: 9052109435 [WB-10175]

AGRILAND FOR SALE

■ బాపట్ల జిల్లా, కొరిశపాడు (మం) మేదరమెట్ల దగ్గర, దైవాలరావూరు గ్రామంలో షుమారు 19 ఎకరాల వ్యవసాయ భూమి (Agriland) అమ్మబడును. సం॥ ✆ 99891 57441, 99088 62323. [O-192143]

వివరాలకు సంప్రదించండి : క్లాసిఫైడ్స్ : ఒంగోలు 90102 02762

LEASE / SALE

■ 12 ఎకరాలు నీటి వసతి గల పొలం కౌలుకు గాని/అమ్మకానికి గాని సిద్ధముగా ఉన్నది. వివరాలకు సంప్రదించండి. సెల్: 96408 47247, 70753 73118. [L-792205]

Services

MARRIAGE SERVICE

■ కళ్యాణ ప్రాప్తిరస్తు రెడ్డి మ్యారేజ్ బ్యూరో ఒంగోలు S.W.E., Govt. ఎంప్లాయిస్, బిజినెస్ మెన్, 1వ, 2వ వివాహ సంబంధాలు కొరకు సంప్ర॥ ✆ 82735 14569, 84234 56189. [O-189969]

Wanted

■ ఒంగోలు పట్టణ వివాహిత మహిళలకు (10 మందికి మాత్రమే) ప్రముఖ కంపెనీలో పర్మనెంట్ జాబ్ అవకాశం. Q:డిగ్రీ, A:30సం॥పైన జీ॥ 17000/- సం॥✆ 9395526399, 9247124530 [O-189994]

■ కందుకూరులోని ప్రముఖ వైద్యశాలలో పనిచేయుటకు ANM, GNM నర్సింగ్ అర్హతతో అనుభవంగల నర్సింగ్ స్టాఫ్ రిసెప్షనిస్ట్‌లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సం॥ ✆ 90324 46303 [O-793805]

■ టంగుటూరులో ఇంటర్నేషనల్ కొరియర్ ఆఫీసులో పనిచేయుటకు మీనిమం కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన సూపర్ వైజర్ మరియు డైలీ ఫైనాన్స్ సంస్థలో పనిచేయుటకు అనుభవంగల ఎగ్జిక్యూటివ్ కావలెను ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును ✆ 79975 49449, 84989 92973 [O-793806]

■ అనుభవం కల టెలీకాలర్స్ కావలెను. సంప్ర॥ శ్రీ బాపూజీ కాంప్లెక్స్ షాపు నెం : 45, ఒంగోలు, సెల్ : ✆ 73565 24045 [OA-243]

■ ఒంగోలు శ్రీసరస్వతి విద్యా సంస్థలు నందు పనిచేయుటకు JL's (మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ)-M/F, లేడి PET's లేడీ క్యాంపస్ ఇన్‌ఛార్జిలు (కనీసం 3 సం॥లు అనుభవం కలిగిన) వార్డెన్స్ (M/F) కావలెను. ఫ్రీ వసతి, భోజనం కలదు. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర॥ ✆ 81420 28977, 91008 31314. [O-189976]

■ ఒంగోలు - నేషనల్ హైవే అనుకొని కేశవరాజుకుంట దగ్గర ఉన్న అపార్ట్మెంట్ కొరకు వాచ్‌మెన్ కావలెను. సంప్ర॥ ✆ 94913 45431, 94402 65871. [O-189983]

■ సాయిరత్న ఫిల్లింగ్ స్టేషన్, కర్నూల్‌రోడ్, ఒంగోలు RTCడిపోప్రక్కన పెట్రోల్‌బంక్ నందు ఆయిల్ ఫిల్ చేయుటకు పంప్‌బాయ్స్ / గర్ల్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 91771 24567. [O-189984]

www.sakshi.com

■ ఒంగోలులోని చైతన్య స్కూల్ నందు పనిచేయుటకు టీచర్లు, డ్రైవర్లు, ఆయా, వాచ్‌మెన్ మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర॥ ✆ 91770 14253, 77807 79680. [O-189990]

■ శ్రీ గౌతమి విద్యా సంస్థలు దర్శి నందు పనిచేయుటకు తెలుగు DTP ఆపరేటర్-1, వార్డెన్, M/F-4 అనుభవం గల వారు కావలెను. ✆ 7032285130, 8333905110. [O-189992]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95026 15217 [M-1185205]

■ Male టీం లీడర్స్ & ఫీల్డ్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ ఒంగోలు, పొదిలి & చీరాల వైపు. శాలరీ + ఇన్సెంటివ్స్ కలవు. వివరాలకు సంప్రదించండి. సెల్ : 81218 18547, 96423 03555. [NA-6443]

■ ఒమేగాహోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, వంట/ఇంటి పనికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ : 20K. Ph: 8977639622, 8977639663 [HA-197]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-800412]

■ Wanted Principal, Physics, English, Social Free Accommodation Cont: 8639096944, 8142660770 [C-800266]

■ Wanted Telecallers (F) CS Edcuation Consultancy Salary - 10k to 15k + Incentive, Sai Baba Temple Junction, Lawyerpet, Ongole. ✆ 77298 73052, 91339 96028 [O-189981]

■ Wanted Teacher's to Teach 1st to 7th (Maths, English) PET & Incharge Teachers SRI Krishna Sai High School, Pernamitta ✆ 94402 09452. [O-189959]

■ Wanted Qua & Exp. IIT Chy (6th to 9th) 35K, IIT Phy (6th to 9th) 35K, Science (6th to 7th) 18K with food & Accom. St. Antony's School, Porumamilla, Kadapa(Dist) Cell: 9319979999 [C-1254158]

■ Immediate joining for Banking Collections Dept,required Collection Executives both Fresher and Experienced can apply Location:Ongole,7569326028, 6281439512 [T-778624]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.